సాక్షి తిరుపతి

శనివారం, 2, మార్చి, 2024



జగనన్న పాలనలో ఉజ్వల భవిత
రాష్ట్రంలో సీఎం జగనన్న పాలన జనరంజకంగా సాగుతోందని తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి కొనియాడారు. - IIలో



ఉన్నత విద్యకు 'దీవెన'
కలెక్టరేట్‌లో విద్యాదీవెన కార్యక్రమాన్ని కలెక్టర్ జీ.లక్ష్మీశ ఆధ్వర్యంలో అట్టహాసంగా నిర్వహించారు. - IIలో



ప్రేమోన్మాది ఘాతుకం
చంద్రగిరిలో ఓ ప్రేమోన్మాది చెలరేగిపోయాడు. యువతిపై కత్తితో విక్షణా రహితంగా దాడికి పాల్పడ్డాడు. - IIలో

న్యూస్‌రీల్

ప్రశాంతంగా ఇంటర్ పబ్లిక్ పరీక్షలు

తిరుపతి ఎడ్యుకేషన్: ఇంటర్మీడియెట్ ప్రథమ సంవత్సర పబ్లిక్ పరీక్షలు శుక్రవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. తిరుపతి జిల్లా వ్యాప్తంగా 87 కేంద్రాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సెకండ్ లాంగ్వేజ్ పేపర్–1 పరీక్ష జరిగింది. ఈ పరీక్షకు జనరల్‌లో 31,647 మంది, ఒకేషనల్‌లో 1,342 మంది మొత్తం 32,989 మంది విద్యార్థులు హాజరవ్వాల్సి ఉంది. అయితే జనరల్‌లో 680, ఒకేషనల్‌లో 113 మంది, మొత్తం 793మంది గైర్హాజరైనట్టు ఆర్ఐఓ జీవీ.ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. డెఫ్ అండ్ డంబ్ విద్యార్థులు సహాయకుల సహకారంతో పరీక్ష రాసినట్లు పేర్కొన్నారు. శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు 87 పరీక్షా కేంద్రాల్లో ద్వితీయ సంవత్సర విద్యార్థులకు సెకండ్ లాంగ్వేజ్ పేపర్–2 పరీక్ష జరగనుంది.

ఈ క్రాప్‌పై సామాజిక తనిఖీలు



ఈ క్రాప్ జాబితాను చూస్తున్న రైతులు

తిరుపతి అర్బన్: ఖరీఫ్‌నకు సంబంధించి చేపట్టిన ఈక్రాప్‌పై జిల్లా వ్యాప్తంగా శుక్రవారం సామాజిక తనిఖీలు చేపట్టినట్టు జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాద్‌రావు వెల్లడించారు. ఈ నెల మూడో తేదీ వరకు గ్రామసభలు నిర్వహిస్తామని, ఏవైనా తప్పులు ఉంటే వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాల్లో సవరణలు చేయించుకోవాలని ఆయన రైతులకు సూచించారు. ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి జిల్లా వ్యాప్తంగా 2,02,927 ఎకరాల్లో పంట ఈ క్రాప్ చేసినట్లు ఆయన వివరించారు.

సర్వేకు సహకరించండి



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్, పరిశ్రమల జీఎం

తిరుపతి అర్బన్: ప్రపంచ బ్యాంక్ వారి ఆర్థిక సహకారంతో కేంద్రప్రభుత్వం ర్యాంప్ స్కీమ్ ద్వారా రాష్ట్రంలోనూ ఎంఎస్ఎంఈ ఏకీకృత పోర్టల్ ద్వారా సర్వే చేస్తున్నారని, ఈ సర్వేకు అధికారులు, సిబ్బంది సహకరించాలని కలెక్టర్ జీ.లక్ష్మీశ ఆదేశించారు. ఈ మేరకు సర్వేకు సంబంధించిన పోస్టర్‌ను శుక్రవారం కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఈ సర్వేతో సేవా, వాణిజ్యరంగాల్లో డిజిటల్ ప్లాట్ ఫామ్‌లోకి వస్తాయన్నారు. మార్చి 15వ తేదీ నాటికి సర్వే పూర్తి చేయాలని సూచించారు. పరిశ్రమలశాఖ జీఎం ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

తిరుపతి అర్బన్: త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేపడుతున్నట్టు కలెక్టర్ జీ.లక్ష్మీశ తెలిపారు. విజయవాడ చీఫ్ ఎలక్టోరల్ అధికారి కార్యాలయం నుంచి శుక్రవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా పెండింగ్‌ఫామ్‌ల పురోగతి, తొలగింపులు, ఎపిక్ కార్డుల ముద్రణ, పంపిణీ, శిక్షణా కార్యక్రమాలు, ఫిర్యాదులు – ప్రతికూల వార్తలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తిరుపతి కలెక్టరేట్ నుంచి కలెక్టర్‌తోపాటు, జేసీ శుభం భన్సల్, తిరుపతి ఈఆర్ఓ అదితి సింగ్ పాల్గొన్నారు. వీసీ సమావేశం అనంతరం కలెక్టర్ ఈఆర్ఓలకు పలు సూచనలు చేశారు.


పల్స్‌పోలియో రేపు



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్

తిరుపతి అర్బన్: పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయాలని కలెక్టర్ లక్ష్మీశ సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో పోలియో చుక్కలకు చెందిన పోస్టర్‌ను డీఎంహెచ్‌లో డాక్టర్ శ్రీహరితోపాటు వైద్యాధికారులతో కలిసి ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 3వ తేదీ ఆదివారం పోలియో చుక్కలను వేయడానికి అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని డీఎంహెచ్ఓను ఆదేశించారు.

అవగాహన ర్యాలీ
తిరుమల : తిరుమలలో పల్స్‌పోలియోపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈనెల 3న ఆదివారం ఉదయం 6 గంటల నుంచి తిరుమలలో పల్స్‌పోలియో కార్యక్రమం ప్రారంభమవుతుందని సంబంధిత అధికారులు తెలిపారు.



నాడు
శిథిలావస్థకు చేరిన భవనాలు.. పెచ్చులూడిపడే స్లాబులు.. చాలీచాలని తరగతి గదులు.. నేలపైనే చదువులు.. నల్లబోర్డుపైనే రాతలు.. పుస్తకాలతో కుస్తీలు.. పలక, బలపం పట్టి ఆపసోపాలు.. మూసపద్ధతిలో సాగే పాఠాలు.. తీసికట్టుగా సర్కార్ చదువులు.. ప్రపంచంతో పోటీపడలేక చతికిలపడే విద్యార్థులు.. పిల్లల భవిష్యత్‌ను తలుచుకుని కుమిలిపోయే తల్లిదండ్రులు.. విధిలేని పరిస్థితుల్లో ప్రయివేటు బడులను ఆశ్రయించే కుటుంబ సభ్యులు.. ఇవీ నాలుగున్నరేళ్ల క్రితం వరకు రాష్ట్రంలో సాగిన చదువులు..

నేడు
నూతన భవనాలు.. నాడు-నేడుతో సమూలంగా మారిన సర్కారు బడులు.. మనస్సుని హత్తుకునే బొమ్మలు.. ఆహ్లాదాన్ని పంచే పచ్చని చెట్లు.. కార్పొరేట్‌ను తలదన్నే వసతులు.. రన్నింగ్ వాటర్‌తో కూడిన టాయ్‌లెట్లు.. బడులు తెరవక ముందే జగనన్న విద్యాకానుక కిట్లు.. సకాలంలో పాఠ్య పుస్తకాలు.. క్లాస్‌రూమ్‌లో డిజిటల్ పాఠాలు.. ప్రపంచంతో పోటీపడేలా బైజూస్ ట్యాబ్‌లు.. దీర్ఘకాలిక స్మృతిని పంచే సాంకేతిక పాఠాలు.. సీఎం జగనన్న పాలనలో పిల్లల చదువులు చూసి మురిసిపోతున్న తల్లిదండ్రులు.. ఇదీ నేటి పరిస్థితి.

డిజిటల్ వెంబడి!

'ప్రతి ఒక్కరూ చదవాలి.. ఉన్నతంగా ఎదగాలి..' అన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం దూసుకుపోతోంది. విద్యావ్యవస్థలో విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చింది. నాడు–నేడుతో పాఠశాలల రూపురేఖలు సమూలంగా మార్చేసింది. విద్యార్థుల మౌలిక వసతులకు పెద్దపీట వేసింది. జగనన్న విద్యాకానుకతో ఉన్నతంగా తర్చిదిద్దింది. చదువుల్లోనూ ఢోకాలేకుండా డిజిటల్ వైపు అడుగులు వేసింది. కార్పొరేట్‌ను తలదన్నేలా సాంకేతిక విద్యకు శ్రీకారం చుట్టింది. కాలానుగుణంగా ప్రపంచంతో పోటీపడేలా విద్యార్థులకు ఉచితంగా బైజూస్ కంటెంట్‌తో ట్యాబ్‌లు పంపిణీ చేసింది. విద్యబోధన మరింత సులభతరం చేస్తూ తల్లిదండ్రుల మన్ననలు అందుకుంటోంది.

- ప్రభుత్వ బడుల్లో డిజిటల్ పాఠాలు
- ట్యాబులతో బోధన మరింత సులభతరం
- కార్పొరేట్ తలదన్నేలా దూసుకుపోతున్న పేద విద్యార్థులు
- హర్షం వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు

శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ట్యాబ్‌ల పంపిణీ (2023-24)

శ్రీకాళహస్తి మండలం	రేణిగుంట మండలం
1,150	604
ఏర్పేడు మండలం	**తొట్టంబేడు మండలం**
527	183

మొత్తం 2,464

శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని హైస్కూళ్లు 52

రేణిగుంట : విద్యకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిచ్చింది. ఉపన్యాస పద్ధతిలో సాగే బోధనాభ్యసన ప్రక్రియను సమూలంగా మార్చేసింది. సాంకేతిక విద్యకు శ్రీకారం చుట్టింది. విద్యార్థులకు ఉచితంగా ట్యాబ్‌లు పంపిణీ చేసింది. ట్యాబ్‌ల్లో ఏపీ ఈ–పాఠశాల, వైఫై మేనేజర్, బైజూస్, డ్యూలింగో, నాక్స్ సర్వీస్ ప్లగిన్ వంటి యాప్‌లను ఇన్‌స్టాల్ చేసింది. తరగతి గది సిలబస్‌కు అనుగుణంగా వీడియో, ఆడియో పాఠాల సమాచారాన్ని పొందుపరిచింది. బోధన కోసం ఉపాధ్యాయులకూ ట్యాబ్‌లను అందజేసింది. ఇతర ఇంటర్నెట్ సేవలు, మరే హానికర, అభ్యంతరకరమైన



సైట్లు ఓపెన్ కాకుండా చర్యలు తీసుకుంది. దీంతో ట్యాబ్‌లతోనే క్లాస్‌రూముల్లో ఉపాధ్యాయుల పర్యవేక్షణలో విద్యార్థులు పాఠ్యాంశాలు నేర్చుకుంటున్నారు. ఇంటి వద్ద ట్యాబ్‌ల ద్వారా పాఠ్యాంశాలను నేర్చుకుంటుండడం పట్ల తల్లిదండ్రులు సంబరపడుతున్నారు. తమ బిడ్డల చదువులు కార్పొరేట్ స్థాయిలో సాగుతున్నాయని మురిసిపోతున్నారు.



రేణిగుంట గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి (ఫైల్)

సులభంగా అర్థమవుతున్నాయి



మాకు ఇచ్చిన ట్యాబ్‌లలో సిలబస్‌కు అనుగుణంగా సులభంగా అర్థం చేసుకునేలా వీడియోలు, ఆడియో పాఠాలను పొందుపరిచారు. దీంతో క్లాస్‌రూములో మాకు ఏవైనా అర్థం కాకున్నా, మళ్లీ ఇంటికెళ్లి ట్యాబ్‌లలో చూసుకుంటే సందేహాలు నివృత్తి అవుతున్నాయి. ఈ ట్యాబ్‌లు మాకు చాలా ఉపయోగకరంగా ఉన్నాయి. సీఎం వైఎస్ జగన్ మామకు ఋణపడి ఉంటాం.

– ఎం.భాగ్యశ్రీ, 8వ తరగతి, బాలికోన్నత పాఠశాల, రేణిగుంట

ట్యాబ్‌లతో సాంకేతిక పరిజ్ఞానం



ప్రభుత్వం అందించిన బైజూస్ ట్యాబ్‌లతో సాంకేతిక పరిజ్ఞానం మెరుగుపడుతోంది. ట్యాబ్ ద్వారా పాఠ్యాంశాలతో పాటు, సాంకేతిక పరమైన అంశాలను సులభంగా అర్థమవుతున్నాయి. ట్యాబ్‌లు, ఐఎఫ్‌ఈ డిజిటల్ బోర్డులతో బోధన చాలాబాగుంది. సులభంగా పాఠాలు అర్థమవుతున్నాయి. చదువుపై శ్రద్ధ కలుగుతోంది. వీటిని ఉపయోగించుకుని మంచి ఫలితాలను సాధిస్తాం.

– నందిని, 8వ తరగతి విద్యార్థిని, పంగూరు ఉన్నత పాఠశాల, ఏర్పేడు మండలం



రేణిగుంట బాలికోన్నత పాఠశాలలో ట్యాబ్‌ల ద్వారా పాఠాలు నేర్చుకుంటున్న విద్యార్థినులు

అదనపు విజ్ఞానం



ట్యాబ్‌ల ద్వారా పాఠ్యాంశాలకు సంబంధించి అదనపు పరిజ్ఞానం తెలుసుకుంటున్నాము. అన్ని సబ్జెక్టులకు సంబంధించి పాఠ్యాంశాలు కూలంకషంగా పొందుపరిచి మా అభ్యసన స్థాయిని మెరుగుపరిచే విధంగా ఉన్నాయి.

– కే.లహరి, 8వ తరగతి, జెడ్పీ బాయ్స్ హైస్కూల్, శ్రీకాళహస్తి

ఇక్కడే నాణ్యమైన విద్య



ప్రైవేటు పాఠశాలలకంటే ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన ఉచిత విద్యను ప్రభుత్వం అందిస్తోంది. మాకు కావాల్సిన అన్ని వసతులను సమకూర్చడమే కాకుండా ఉచితంగా ట్యాబ్‌లను అందించి నేర్చుకోవాలన్న జిజ్ఞాసను కలిగిస్తోంది. సీఎం సార్‌కు ధన్యవాదాలు. – టీ.పునీత్‌కుమార్‌రెడ్డి, పెద్దకన్నలి హైస్కూల్, తొట్టంబేడు మండలం

ఊహించలేదు



ప్రభుత్వ పాఠశాలలంటే, అక్కడ చదివే పిల్లలంటే ఇంతకాలం చిన్నచూపు ఉండేది. అయితే సీఎం జగన్ మామ మా బడుల రూపురేఖలను మార్చడమే కాకుండా ఉచితంగా ట్యాబ్‌లను పంపిణీ చేయడం గొప్ప విషయం. ఇలాంటి సహాయ, సహకారాలు అస్సలు ఊహించలేదు. – వీ.లాస్య, 8వ తరగతి, వాంపల్లి హైస్కూల్, శ్రీకాళహస్తి మండలం

చురుకైన అభ్యసనాభిరుచి



ట్యాబ్‌ల ద్వారా అభ్యసన కార్యక్రమం విద్యార్థులలో చురుకైన అభ్యసనాభిరుచిని తీసుకొచ్చింది. గైడ్ టీచర్ పర్యవేక్షణలో ఎప్పటికప్పుడు పాఠ్యపుస్తకాలకు అనుగుణంగా ట్యాబ్‌లలో నిక్షిప్తమైన సమాచారాన్ని సమగ్రంగా తెలుసుకుంటున్నారు. ట్యాబ్‌లలో ఇతర సైట్లు ఓపెన్ కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. – విష్ణువర్ధనం, హెచ్ఎం, బాలికోన్నత పాఠశాల, రేణిగుంట

'మీతోనే' మేముంటాం!

'గత 40 ఏళ్లుగా బలిజలు మా కుటుంబంపై ఎనలేని ఆదరాభిమానాలు చూపుతున్నారు. మీ రుణం తీర్చుకోలేం. మేము వాళ్లకు జీవితాంతం రుణపడి ఉంటాం. మా కుటుంబంలో కులమతాలకు తావులేదు. ప్రతి కులాన్ని మా ఇంటి మనుషులుగా భావించి అందరికీ మేలు చేస్తాం. ముఖ్యమంత్రి జగనన్న వచ్చాక కాపునేస్తంతో మరిన్ని సంక్షేమ పథకాలు అందించాం.. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మీ బిడ్డగా ఆదరించి వైఎస్సార్‌సీపీని అఖండ మెజారిటీతో గెలిపించండి.. జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేయండి..' అని టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం తిరుపతిలో జరిగిన బలిజల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.




సమావేశంలో మాట్లాడుతున్న టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి

- బలిజలు చూపుతున్న ఆదరాభిమానాలు మరువలేం
- 2024లో మీ బిడ్డను ఆశీర్వదించండి
- బలిజల ఆత్మీయ సమావేశంలో టీటీడీ చైర్మన్ భూమన పిలుపు

తిరుపతి మంగళం : రాజకీయ జీవితంలో తమ కుటుంబానికి అండగా ఉండి కాపుగాచిన కాపు కులాన్ని ఎన్నటికీ మరువమని టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి స్పష్టం చేశారు. బలిజలు తమ కుటుంబంపై చూపుతున్న ఆధరాభిమానాలకు జీవితాంతం రుణపడి ఉంటామని చెప్పారు. తిరుపతిలోని ఎస్ఆర్ కన్వెన్షన్‌హాల్లో శుక్రవారం బలిజ నేతలు ముద్రనారాయణ, నీలం బాలాజీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బలిజల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, డిప్యూటీ మేయర్, తిరుపతి నియోజకవర్గ సమన్వయకర్త భూమన అభినయ్‌రెడ్డి విచ్చేశారు. వారిని బలిజలు పూలబాటపై తీసుకొచ్చి దుశ్శాలువలు కప్పి గజమాలలతో ఘనంగా సత్కరించి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కరుణాకరరెడ్డి మాట్లాడుతూ సీఎం జగనన్న సహకారంతో రెండోసారి టీటీడీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టి టీటీడీ ఉద్యోగుల కలలో కూడా ఊహించని ఇళ్ల స్థలాల సమస్య పరిష్కరించామన్నారు. వేలాది మంది కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు వారు ఊహించని దానికన్నా మరింతగా జీతాలు పెంచినట్టు గుర్తుచేశారు. శ్రీవారి ఆశీస్సులు, జగనన్న సహకారంతో టీటీడీలోని వేలాది మందికి ఇంతగా సేవ చేసే భాగ్యం లభించడంతో నా జీవితం ధన్యమైయిందన్నారు. అయితే తనకంటే కూడా గొప్ప ఆలోచనాపరుడు భూమన అభినయ్ అని సగర్వంగా చెప్పారు. రెండేళ్లలో రాత్రనక, పగలనక తిరుపతి నగర అభివృద్ధి కోసం శ్రమించిన వ్యక్తి అభినయ్ అని కొనియాడారు. 2024 ఎన్నికల్లో మీ బిడ్డగా ఆదరించండని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఆదర్శ తిరుపతిగా తీర్చిదిద్దుతా



హాజరైన బలిజలు, నమస్కరిస్తున్న అభినయ్

తిరుపతి రాజకీయ చరిత్రలోనే ఇంతవరకు ఎవ్వరికీ సాధ్యంకాని విధంగా తిరుపతిని అన్ని విధాల అభివృద్ధి చేసి చూపానని డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి తెలిపారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని గెలిపిస్తే దేశంలోనే ఆదర్శ నగరంగా తిరుపతిని అభివృద్ధి చేసి చూపిస్తానని చెప్పారు. తిరుపతిలో బలిజలు తమపై చూపుతున్న అభిమానానికి కృతజ్ఞతుడై ఉంటానన్నారు. గత పాలకులంతా కేవలం ఓట్లు కోసం కులాలను అడ్డం పెట్టుకున్నారే తప్ప ఏ కులానికి కానీ, తిరుపతి అభివృద్ధికి కానీ చేసిందేమీ లేదన్నారు. తిరుపతిలో నిర్మించిన 22 మాస్టర్‌ప్లాన్ రోడ్లతో తిరుపతి నగర రహదారులు స్వర్గధామంగా నిలిచాయని చెప్పారు. వైఎస్సార్‌సీపీని గెలిపిస్తే తిరుపతిని క్రైం ఫ్రీసిటీగా, అత్యంత పరిశుభ్రమైన నగరంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఉద్యోగాల కోసం ఇతర రాష్ట్రాలకు వలసలు వెళ్లకుండా తిరుపతిలోనే ఐటీ హబ్‌లను తీసుకొచ్చి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో బలిజ నాయకులు బాలిశెట్టి కిషోర్, మద్దాలి శేఖర్, చిన్నముని, దొరైరాజ్, నందగోపాల్, బండ్ల చంద్రశేఖర్‌రాయల్, ఎం.సునీల్‌చక్రవర్తి, నైనారు మధుబాల, పొన్నాల చంద్ర, డాక్టర్ అనీష్‌రాయల్, అనీల్‌రాయల్, వెంకటేష్‌రాయల్, దూదికుమారి, దూదిశివ, డిష్‌చంద్ర, చందురాయల్, దినేష్‌రాయల్, పసుపులేటి సురేష్, ఆనందరాయల్, కవిత, శారద, మాధురితో పాటు పెద్ద ఎత్తున బలిజలు పాల్గొన్నారు.

• ఆత్మీయ ఆలింగనం



ఆత్మీయతను పంచుకుంటున్న గురుశిష్యులు భూమన కరుణాకరరెడ్డి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి

తిరుపతి మంగళం : వైఎస్సార్‌సీపీ ఒంగోలు పార్లమెంట్ సమన్వయకర్తగా చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి నియమితులైన నేపథ్యంలో శుక్రవారం పద్మావతిపురంలోని తన గురువు, టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. గురుశిష్యులు ఇద్దరూ ఆత్మీయ ఆలింగనం చేసుకుని ఆత్మీయతను పంచుకున్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

కోట: ఏపీ బీసీ సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో 2023–24 విద్యా సంవత్సరానికి సంబంధించి 5వ తరగతిలో ప్రవేశానికి బాలబాలికల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కన్వీనర్, ప్రిన్సిపల్ నారాయణరావు తెలిపారు. కోట బాలుర పాఠశాలలో 120 సీట్లు, దొరవారిసత్రంలో 80, సత్యవేడులో 80, ఐతేపల్లిలో 40, వెంకటగిరిలో 40, గూడూరు బాలికల పాఠశాలలో 40, ఉదయమాణిక్యంలో 80 సీట్లు ఉన్నట్లు వెల్లడించారు. ఈనెల 31వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. వివరాల కోసం 9866559643లో సంప్రదించాలని ఆయన సూచించారు.

శ్రీవారి దర్శనానికి 18 గంటలు

తిరుమల: తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. క్యూకాంప్లెక్స్‌లో 16 కంపార్ట్‌మెంట్లు నిండాయి. గురువారం అర్ధరాత్రి వరకు 57,338 మంది స్వామివారిని దర్శించుకోగా 19,852 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. స్వామివారికి కానుకల రూపంలో హుండీలో రూ. 4.67 కోట్లు సమర్పించారు. దర్శన టిక్కెట్లు లేని భక్తులకు 18 గంటల్లో దర్శనం లభిస్తోంది.

అన్ని రంగాల్లో రాణించాలి



విజేతలకు బహుమతులు అందిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ, కమిషనర్ అదితిసింగ్

తిరుపతి అర్బన్: విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని కలెక్టర్ జీ.లక్ష్మీశ ఆకాంక్షించారు. ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు ఆర్థిక అక్షరాస్యతపై గత నెల ఫిబ్రవరి 27వ తేదీన తిరుపతి గవర్నమెంట్ హైస్కూల్‌లో వ్యాసరచన, 28న పిచ్చాటూరు జెడ్పీ హైస్కూల్‌లో క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ విభాగాల్లో సర్టిఫికెట్స్‌తో పాటు ప్రైజ్ మనీ ని శుక్రవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ లక్ష్మీశ అందజేశారు. చిన్నతనం నుంచే పోటీలకు విద్యార్థులు సిద్ధంగా ఉండాలని ప్రోత్సహించారు. తిరుపతి నగరపాలక కమిషనర్ అదితిసింగ్, లీడ్ బ్యాంకు మేనేజర్ సుభాష్, సమగ్ర శిక్ష సీఎంఓ సురేష్, హెచ్‌ఎం మల్లీశ్వరి, వెంకటేశ్వర్లు, వెంకట సుబ్బమ్మ పాల్గొన్నారు.

జగనన్న పాలనలో ఉజ్వల భవిత

- ప్రతి పేదవాడు సంతోషంగా జీవించేలా సంక్షేమ పథకాలు
- చంద్రగిరి చరిత్రలో నిలిచిపోయేలా అభివృద్ధి పనులు
- విద్య, వైద్యానికి అత్యంత ప్రాధాన్యం
- తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి
- వెంకటపతినగర్‌లో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమానికి అపూర్వ ఆదరణ



అయ్యా...అచ్చం మా చెవిరెడ్డిని చూస్తున్నట్టే ఉందయ్యా!



సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

తిరుపతి రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ పాలనలో రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తుడా చైర్మన్, వైఎస్సార్‌సీపీ చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి తెలిపారు. నిరుపేదల జీవితాల్లో వెలుగులు పండాలంటే వైఎస్సార్‌సీపీ తిరిగి అధికారంలో కొనసాగాలని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం తిరుపతి రూరల్ మండలం, వెంకటపతినగర్ పంచాయతీలో సర్పంచ్ యచ్చం.చిన్నియాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి విచ్చేయగా.. ఆయనకు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. గజమాలతో సత్కరించారు. స్థానిక ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు మోహిత్ రెడ్డి వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరించారు. యువత జై జగన్ నినాదాలతో హోరెత్తించారు. అక్కడి నుంచి బైక్ ర్యాలీగా సభకు విచ్చేసిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి నివాళి అర్పించారు. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

ప్రతి పేదవాడు గర్వంగా జీవించేలా..

రాష్ట్రంలో ప్రతి పేదవాడు గర్వంగా జీవించగలిగేలా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని తుడా చైర్మన్ మోహిత్‌రెడ్డి కొనియాడారు. రాష్ట్రంలో జగనన్న జనరంజకంగా కొనసాగుతోందన్నారు. పారదర్శకంగా ప్రజలకు సంక్షేమ నిధులు అందుతున్నాయని చెప్పారు. విద్య, వైద్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు వెల్లడించారు. పుట్టిన బిడ్డ నుంచి 60 ఏళ్ల వృద్ధుల వరకు ప్రభుత్వ పథకాలను ఏదో ఒక రూపంలో అందుకుంటున్నారని వివరించారు. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దారని తెలిపారు. అమ్మ ఒడి, విద్యా కానుక, విద్యా దీవెన వంటి పథకాలతో విద్యార్థుల విద్యాభ్యాసానికి భరోసా కల్పిస్తున్నారని వెల్లడించారు. రూ.2 లక్షల వరకు ఉన్న ఆరోగ్య శ్రీ వైద్య సేవలను రూ.25 లక్షల వరకు పెంచారని గుర్తుచేశారు. రానున్నది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు.

ఎమ్మెల్యే స్ఫూర్తితో ప్రజాసేవ

ప్రజానాయకుడు, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి స్ఫూర్తితో ప్రజా సేవకు సంకల్పించినట్లు మోహిత్ రెడ్డి స్పష్టం చేశారు. తిరుపతి రూరల్ మండలంలో వెంకటపతినగర్ పంచాయతీ అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తోందన్నారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చొరవతో వెంకటపతినగర్ గ్రామంలో భూమిని గ్రామ కంఠంగా మార్పునకు కృషి చేసినట్టు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని ఆశీర్వదించాలని కోరారు.

జగనన్న వదిలిన బాణం మోహిత్‌రెడ్డి

సీఎం వదిలిన బాణం మోహిత్‌రెడ్డి అని, సైనికుల్లా మనమందరం పనిచేసి వైఎస్సార్‌సీపీని గెలిపించుకుందామని సర్పంచ్ చిన్ని యాదవ్ ప్రజలకు పిలుపునిచ్చారు. పంచాయతీలో ఏ ఒక్క అభివృద్ధి జరిగింది అంటే.. ఒక్క ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి వల్లనేనని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ విందును ప్రజలు ఆస్వాదించారు.

అభివృద్ధి, సంక్షేమం

వెంకటపతి నగర్ పంచాయతీలో రూ.8.94 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్టు మోహిత్ రెడ్డి తెలిపారు. అలాగే రూ.24.16 కోట్ల సంక్షేమ నిధులు పంపిణీ చేసినట్టు వెల్లడించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు గణపతినాయుడు, ముచ్చెలి ప్రదీప్‌కుమార్‌రెడ్డి, వీరనారాయణరెడ్డి, శ్రీనివాసులు, వైస్ సర్పంచ్ ఆర్ముగం, ఎంపీటీసీ నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత విద్యకు 'దీవెన'



- నా పేరు రూప. మాది పెనుమరు మండలం, కలికిరివాండ్లపల్లి గ్రామం. మా నాన్న లోకానాతయ్య వ్యయసాయం చేస్తారు. అమ్మ విజయ గృహిణి. ప్రస్తుతం నేను తిరుపతిలో డిగ్రీ చదువుతున్నాను. జగనన్న విద్యాదీవెన చాలా సహాయపడుతోంది. అంతేకాకుండా మా చెల్లికి అమ్మఒడి వస్తోంది. గోరుముద్ద ద్వారా అక్కడే తిని చదువుకుంటోంది.



- నాపేరు చెంచులక్ష్మి. మాది తొట్టంబేడు మండలం, శివరామపురం గ్రామం. తిరుపతిలో డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్నా. మా నాన్న పాపయ్య వ్యవసాయం చేయగా.. అమ్మ రమణమ్మ గృహిణి. విద్యా దీవెనతో చదువుకుంటున్నా. పేద విద్యార్థులు చదువుకునేందుకు సీఎం జగన్ సార్ చాలా గొప్ప పథకాన్ని తెచ్చారు. జగన్‌మామకు ధన్యవాదాలు.



మెగా చెక్కును ఆవిష్కరిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్సీ

తిరుపతి అర్బన్: విద్యార్థులు గొప్ప చదువులు చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ ఆకాంక్షించారు. విద్యకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కలెక్టరేట్‌లో విద్యాదీవెనకు సంబంధించిన జిల్లా కార్యక్రమాన్ని శుక్రవారం అట్టహాసంగా ప్రారంభించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌లో భాగంగా 2023 అక్టోబర్, డిసెంబర్ త్రైమాసికానికి సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా 9,44,666 మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుస్తూ రూ.708.68 కోట్లను కృష్ణా జిల్లా పామర్రులో బటన్ నొక్కి ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తల్లుల ఖాతాల్లో జమచేయగా.. అదే సమయంలో ఆ కార్యక్రమాన్ని కలెక్టరేట్‌లో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా విద్యార్థులు, తల్లిదండ్రులు వీక్షించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 39,368 మంది విద్యార్థులకు చెందిన 35,502 మంది తల్లుల ఉమ్మడి ఖాతాలకు రూ.29.50 కోట్లు జమచేసినట్టు వెల్లడించారు. ఎమ్మెల్సీ బల్లి కల్యాణ్‌చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి వలసల జోరు



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

శ్రీకాళహస్తి: ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో వైఎస్సార్‌సీపీలోకి వలసల జోరు పెరుగుతోంది. శ్రీకాళహస్తి నియోజకవర్గం, రేణిగుంటకు చెందిన పలువురు టీడీపీ, జనసేన నాయకులు సుమారు 30 మంది రేణిగుంట పట్టణాధ్యక్షుడు ప్రభాకర్ ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి, ఏపీఎస్ ఆర్టీసీ రాష్ట్ర వైస్ చైర్మన్ మిద్దెల హరి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా జరగని అభివృద్ధి గత ఐదేళ్లలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి చేసి చూపించారన్నారు. జగనన్న సంక్షేమ పథకాలను ప్రతి గడపకూ అందించారని కొనియాడారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ నాయకుడు అనే పదానికి అనర్హుడన్నారు. మాజీ ఎంపీటీసీ మర్రిమంద మస్తాన్, రమేష్, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి టీడీపీ నేతలు



కండువాలు వేస్తున్న బియ్యపు శ్రీవాణిరెడ్డి

ఏర్పేడు : మండలంలోని రావిళ్లవారికండ్రిగకు చెందిన పలువురు టీడీపీ నేతలు ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి సతీమణి శ్రీవాణిరెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీలో శుక్రవారం చేరారు. టీడీపీ నేతలు అశోక్, ఈశ్వరయ్య, అనుచరులకు ఆమె కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జి గున్నేరి కిషోర్‌రెడ్డి, స్థానిక నేతలు గోపి, అయ్యప్ప పాల్గొన్నారు.

ప్రేమోన్మాది ఘాతుకం

- తనను ప్రేమించాలంటూ యువతికి వేధింపులు
- ప్రేమను తిరస్కరించడంతో ఆమె కుటుంబ సభ్యులపై దాడి
- అర్ధరాత్రి సమయంలో నిద్రిస్తున్న యువతిపై కత్తితో దాడి
- తీవ్ర గాయాలతో ఆస్పత్రిపాలైన బాధితురాలు



ప్రేమోన్మాది మహేష్



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధిత యువతి

చంద్రగిరి: తన ప్రేమను అంగీకరించకపోవడంతో ఓ ప్రేమోన్మాది రెచ్చిపోయాడు. అర్ధరాత్రి సమయంలో యువతి ఇంట్లోకి ప్రవేశించి కత్తితో దాడికి పాల్పడి ఆమెను తీవ్రంగా గాయపరిచిన ఘటన చంద్రగిరిలో కలకలం రేపింది. కుటుంబ సభ్యుల కథనం.. చంద్రగిరి ఆర్‌ఎఫ్ రోడ్డుకు చెందిన యువతి చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయింది. ఆమె అమ్మమ్మ మంగమ్మ చిన్నప్పటి నుంచి యువతిని పెంచి పోషించింది. నర్సింగ్ పూర్తిచేసుకున్న యువతి ఏడాది క్రితం తిరుపతిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో నర్సింగ్ శిక్షణ తీసుకుంటోంది. ఈ క్రమంలో తన పక్కింట్లో అద్దెకుంటున్న కృష్ణయ్య కుమారుడు పిడతల మహేష్ యువతికి పరిచయమయ్యాడు. కొన్నాళ్లు ఇద్దరూ ఫోన్‌లో మాట్లాడుకున్నారు. తర్వాత మహేష్ చెడువ్యసనాలు తెలుసుకున్న యువతి అతని నుంచి దూరమైంది. అప్పటి నుంచి మహేష్ యువతిపై కక్ష పెంచుకున్నాడు. తరచూ వేధింపులకు పాల్పడేవాడు. అయితే వారికి మగదిక్కు లేకపోవడంతో ఏంచేసినా మిన్నకుండిపోయేవారు.

ఫిర్యాదు చేసినా పట్టించుకోని పోలీసులు

నెలన్నర క్రితం యువతి ఇంట్లోకి అక్రమంగా చొరబడిన ప్రేమోన్మాది మహేష్, యువతితో పాటు ఆమె అమ్మమ్మపై దాడి చేసి తీవ్రంగా కొట్టాడు. స్థానికులు యువకుడిని అడ్డుకున్నారు. ఆపై యువతి కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. రక్షణ లేకపోవడంతో పది రోజుల క్రితం యువతి పెద్దమ్మ వచ్చి ఆమెను చెన్నైకి తీసుకెళ్లింది.

అద్దె ఇల్లు ఖాళీ చేసేందుకు రావడంతో..

యువతి చంద్రగిరి ఆర్‌ఎఫ్ రోడ్డులో ఉంటున్న అద్దె ఇల్లును ఖాళీ చేసేందుకు గురువారం రాత్రి తన పెద్దమ్మతో కలిసి చెన్నై నుంచి చంద్రగిరికి చేరుకుంది. విషయం తెలుసుకున్న మహేష్ అర్ధరాత్రి సమయంలో కత్తి తీసుకుని యువతి ఇంట్లోకి ప్రవేశించాడు. తర్వాత యువతిపై కత్తితో దాడిచేశాడు. ఆమె ఛాతి, ఎడమ చేతిపై దాడి చేయడంతో తీవ్ర రక్తగాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు కేకలు వేయడంతో కత్తిని అక్కడ పడేసి ప్రేమోన్మాది మహేష్ పారిపోయాడు. అనంతరం స్థానికులు అక్కడకు చేరుకుని, యువతిని 108 వాహనంలో తిరుపతి రుయా ఆస్పత్రికి తరలించారు. పోలీసులు రుయా ఆస్పత్రికి చేరుకుని దాడికి గల కారణాలపై ఆరా తీశారు. అనంతరం దాడికి పాల్పడిన ప్రేమోన్మాది మహేష్ కోసం గాలిస్తున్నారు. ఈ మేరకు బాధితురాలి ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు.

ఇంటర్ ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు

తిరుపతి ఎడ్యుకేషన్ : రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలల్లో 2024-25 విద్యా సంవత్సరంలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు ఏప్రిల్ 25వ తేదీన ప్రవేశ పరీక్ష జరుగుతుందని కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షుడు, విశ్వం విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఎన్.విశ్వనాథరెడ్డి తెలిపారు. ఈ పరీక్షకు పదో తరగతి పబ్లిక్ పరీక్ష రాస్తున్న విద్యార్థులు, పదో తరగతి పాసైన వారు అర్హులని, ఆసక్తి ఉన్న వారు ఈనెల 31వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అలాగే ఈ విద్యాసంవత్సరంలో పాలిటెక్నిక్ కళాశాలల్లో డిప్లొమో కోర్సుల్లో ప్రవేశాలకు ఏప్రిల్ 5వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవచ్చని, ఏప్రిల్ 27వ తేదీన పాలిసెట్ ప్రవేశ పరీక్ష జరుగుతుందని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 86888 88802, 93999 76999 నంబర్లలో సంప్రదించ వచ్చని ఆయన పేర్కొన్నారు.